19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 21 ఆగస్టు 2025 — పేజీలు : 8

# యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

## -రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 20:** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ యువతకు స్ఫూర్తి అని తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మపురి పట్టణంలో ని నంది చౌక్ వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికారని ప్రపంచంతో పోటీ పడే స్థాయికి భారత్‌ను చేర్చిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ అని అన్నారు.దేశంలో మతసామరస్యం కోసం సద్భావన యాత్ర చేపట్టారని కంప్యూటర్ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యతనిచ్చిన ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఐటీ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాల

-2లో

### గోదావరిలో వరద ఉధృతిని

# పరిశీలించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 20:** గోదావరి నదిలోకి వస్తున్న భారీ వరద దృష్ట్యా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం రోజున ధర్మపురి గోదావరి తీరాన్ని అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు గోదావరి పరిస్థితిని ఎప్పటిక ప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచిం చారు. గోదావరికి వచ్చే భక్తులు లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ఎల్లప్పుడూ గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని,లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అలాగే ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే తనకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎరుగొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాం నర్సింహారెడ్డి,ఎస్ఐ లు ఉదయ్,రవీందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మండపాల వద్ద ప్రమాదాలు జరుగకుండా

# జాగ్రత్తలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 20:** వినాయక మండపాల వద్ద ప్రమాదాలు జరుగుకుండ జగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ అన్నారు.బుధవారం రాయికల్ పట్టణంలోని స్థానిక పద్మశాలి పంక్షన్ హాల్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ వినాయక మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం పొందుపర చడానికి మాత్రమే ఈ వెబ్ సైట్ పోలీసుపోర్టల్.టిఎస్ పోలీస్.జిఓవి.ఇన్ ను రూపొందించిందని తెలిపారు. సమాచారం ఆన్ లైన్లో చేర్చడం ద్వారా భద్రత,బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. వినాయక ఉత్సవాల నిర్వాహకులు వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయు సమాచారం ముందస్తుగా పోలీసులకు అందించాలన్నారు. మండపాల ఏర్పాటుతో ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.విద్యుత్ శాఖ అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే తెలిపారు.మండపల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు తో పాటు 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు,షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, మంటలు ఆర్పే డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద, శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేరాదని హెచ్చరించారు. విద్యాసంస్థలకు,హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మహిళకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు తెలిపారు.మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలని అందరూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు ఏర్పాటు చేయడం,ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం అన్నారు. ప్రమాదాలు గొడవలు జరిగినప్పుడు తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి సేవలు పొందాలన్నారు. రురల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు,ఏ ఎసై దేవేందర్ నాయక్,యువజన నాయకులు పాల్గొన్నారు.

### దేశ సమగ్రతకు ప్రాణాలు అర్పించిన

# మహనీయుడు రాజీవ్ గాంధీ

## -మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20:** దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలకు ఆయన హజరై నాయకులు, కార్యకర్తలతో కలసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ భారతదేశానికి ఐటీరంగాన్ని పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీదే అని, ఓటుహక్కు 21 ఏళ్ల నుంచి 18ఏళ్లకు కుదించి దేశ నిర్మాణంలో యువతను ముందుంచారని, దేశసమగ్రత కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్రవాదుల చేతిలో హతమయ్యారన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో ఒ శాంతికాముక దేశంగా నిలబెట్టే విధంగా సాంకేతిక విద్యకు రాజీవ్ గాంధీ ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. దేశాన్ని ఆధునిక యుగంలో ముందుకు తీసుకెళ్లడానికి ఆనాడే అడుగులు వేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. పార్టీ ఫిరాయింపులు అరికట్టడానికి దేశంలో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తీసుకవచ్చిన గొప్ప నాయకుడని, బలహీన వర్గాలకు స్థానికసంస్థల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించి. మహిళలకు ప్రాధాన్యత కల్పించబడే విధంగా చట్టంలో మార్పులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, టి. శోభారాణి, టి.విజయలక్ష్మి దేవేందర్రెడ్డి, ఫిప్పరి అనిత, ముకస్సర్ అలీ నేహల్, నాగేంద్ర, సవాన్,రియాజ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి

## -కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ
## గంభీరావుపేట మండలంలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 20 :** పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకాంక్షించారు. గంభీరావుపేట మండలం దేశాయిపల్లి గ్రామంలోని ప్రగతిభవన్ లో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు. నేడు 17 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 34 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు.సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా రోజూ 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్

-2లో

## సున్ని మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో మీలాదున్నబి టాలెంట్ టెస్ట్

**కరీంనగర్, ఆగస్టు, 20 :** ఈనెల 31న మిలదున్నబి సందర్భంగా సవారన్ స్ట్రీట్ పాపులర్ హైస్కూల్ లో విద్యార్థినీ, విద్యార్థులకు మిలాదున్నబి టాలెంట్ టెస్టును నిర్వహిస్తున్నట్లు సున్నీ మర్కజీ మీలాద్ కమీటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ బుధవారం తెలిపారు. 10 సంవత్సరాల వయసు నుంచి 25 సంవత్సరాల వరకు విద్యార్థిని, విద్యార్థులు, యువతీ, యువకులు 100రూపాయలు చెల్లించి నేటినుంచి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. పరీక్ష సమయం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు ఉంటుందన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలతో పాటు తులం వెండి, రెండవ బహుమతి రూ.5వేలు తులం వెండి, మూడవ బహుమతి రూ.3వేలు తులం బహుమతి, ఈ పరీక్షలో రిజిస్ట్రేషన్ చేయించుకొని పాల్గొనే వారందరికీ చెరి రెండు గ్రాముల వెండి కాయిన్ బహుమానంగా అందిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న 200 మందికి మాత్రమే పరీక్ష వ్రాసేందుకు అర్హత ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు సయ్యద్ హాబీబోద్దీన్ ఖాద్రి 9059211421కు సంప్రదించాలన్నారు.

## ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 20 :** జగిత్యాల పట్టణంలోని ఖాజీపురకు చెందిన మహమ్మద్ లియాఖత్ గుండె సంబంధిత వ్యాధి బాధపడుతుండగా, ఈ విషయాన్ని 44వ వార్డు నాయకులు ఫారూఖ్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో స్పందించి ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ ప్రభుత్వం నుండి లియాఖత్ గుండె శస్త్రచికిత్స నిమిత్తం రూ.3లక్షల ఎల్వోసి మంజూరు చేయించి బుధవారం లియాఖత్ కుటుంబ సభ్యులకు హైద్రాబాద్లో అందించారు.ఎల్వోసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,ఆగస్టు 20 :** సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్ సి. రత్న పద్మావతి అన్నారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనుండగా బుధవారం న్యాయమూర్తులు, న్యాయవాదులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి మాట్లాడుతూ సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలు,కేసులు ఎంపిక ప్రక్రియ, లోక్ ఆదాలత నిబంధనలు, కేసులపై త్వరితగతిన విచారణ జరపడం, ఇరుపక్షాల మధ్య పూర్వ స్థితి ఏర్పడేలా చర్యలు చేపట్టడానికి, అవసరమైన సహకారం అందించేందుకు న్యాయవాదులు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై దాడి చేసిన వ్యక్తి రిమాండ్

**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 20 :** విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన షేక్ యాసిన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మంగళవారం అర్థరాత్రి విధి నిర్వహణలో కానిస్టేబుల్ ఎస్. గంగాధర్, హెూంగార్డు ఎంఏ. జాహిద్లపై షేక్ యాసిన్ అనే వ్యక్తి దాడి చేశాడని, నిందితుడి యాసిన్ పై గతంలో రెండు హత్యయత్నం కేసులు నమోదై, రెండుసార్లు జైలుశిక్ష అనుభవించాడని, కానిస్టేబుల్ ఎస్.గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమావేశం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 20 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హెూటల్లో బుధవారం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల తో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది.జిల్లాఅభివృద్ధి,మౌలిక వసతులు,రహదారులు,సాగు నీటి ప్రాజెక్టులు,విద్య,వైద్యం ఉపాధి రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై సమావేశంలో చర్చించారు. జిల్లాలో డబుల్ బెడ్‌రూంఇళ్లు, బలహీన వర్గాల కోసం ఆర్థిక సహాయం, రైతు రుణ మాఫీ, పంటల నష్టపరిహారం, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్,మైనారిటీ, మహిళల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు.యువత ఉపాధి అవకా శాలు,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం, రైతు బజార్ల విస్తరణ,ఆరోగ్య రంగంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు విషయం పైచర్చిం చారు.పార్టీని బలోపతం చేయడానికి గ్రామ,మండల స్థాయిలో పార్టీ శ్రేణులతో కార్యచరణ చేయడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకునేల వ్యవస్థను బలోపేతం చేయడం గురించి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమం లో జిల్లా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మన్ కుమార్ జిల్లాకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# తాత్కాలిక మరమ్మతులు కాదు శాశ్వత బిటి రోడ్డు కావాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 20 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె పెద్దవాగు సమీపంలోని వంతెనవద్దమేఘా కంపెనీ కాంట్రాక్టుపనులనిర్వహణ తో భారీ వాహనాల రాక పోక లతో పాడయిపో యిన రాష్ట్ర రహదారికి తాత్కాలిక మర మ్మ తులు కాకుండా పూర్తిస్తాయి లో శాశ్వత బి టి రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరుతు న్నారు. రోడ్డు చెడిపోయి గుంతలు పడి ఇటీ వల కురిసిన వర్షాలకు రోడ్డు ప్రక్క ఇండ్లల్లోకి నీరు చేరడంతో ఇబ్బంది కలుగుతున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతు న్నారు. పెద్ద వాగుపై నిర్మించిన నూతన వంతెన మూలంగా ఈ రోడ్డును ఆనుకొనిఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ను తొలగించి వేరే చోటికి మార్చవలసి ఉంది. అట్టి సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు గత ప్రభుత్వంలో మంజూరి అయినప్పటికీ నిర్మాణం చేపట్టడం లేదని రాజక్కపల్లె గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ స్పష్టం చేశారు. అట్టి సబ్ స్టేషన్ తొలగిస్తేనే శాశ్వత రోడ్డు నిర్మాణం సాధ్యమౌతుందని మేఘా కంపెనీ, ఇరిగేషన్ అధికారులు చేతులెత్తే స్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో వర్షానికి ఇండ్లల్లోకి నీరుచేరి గ్రామస్థులు, రోడ్డు చెడిపోయి వాహనదారు లు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. గ్రామస్థుల ఆందోళన చేయడంతో బుధవారం సంబంధిత అధికారులు జేసీబీ తో రోడ్డు ప్రక్క వర్షం నీరు వెళ్లేలా కాలువ తీస్తూ మారమ్మతులు చేశారు. కాని ఇది తాత్కాలికమే తమకు శాశ్వత రోడ్డు నిర్మాణం చేయాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణి కులు డిమాండ్ చేస్తున్నారు.

# భార్య పిల్లల బాగోగులు చూడని ఉద్యోగి సస్పెన్షన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), ఆగస్టు 20 :** తరచుగా గృహ హింసకు పాల్పడుతూ భార్యా పిల్లల బాగోగులు పట్ల శ్రద్ధ వహించని ప్రభుత్వ ఉద్యోగి ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఫార్మసిస్టుగా పని చేస్తున్న కె .రవీందర్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా వారి పోషణను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆయన భార్య కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిందని అన్నారు.స్థానిక సఖి కేంద్రం సిబ్బంది భార్యాభర్తల ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించడానికి ప్రయత్నించగా,కె .రవీందర్ సహకరించలేదని, గృహహింస నిరోధక చట్టం ప్రకారం జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ నోటీసులు జారీ చేసినప్పటికీ రవీందర్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదిక అందించారని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల పరివర్తన నియమావళి ప్రకారం భార్య పిల్లల పోషణను నిర్లక్ష్యం చేస్తున్న ఫార్మాసిస్టు కె రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

## పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి

**మొదటి పేజీ తరువాయి....**అభినందనలు తెలిపారు. వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని, వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని , లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్యాధికారి అంజి రెడ్డి, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు,

## యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

**మొదటి పేజీ తరువాయి....**
రూపకల్పన, 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు, గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు చేరే విధానాన్ని ఆయన ప్రవేశపెట్టారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, కస్తూరి శ్రీనివాస్, సిపతి సత్యనారాయణ, సంగి ఆనంద్,నేదునూరి శ్రీధర్, అప్పం తిరుపతి, బొల్లారుపు పోచయ్య, గుడ్ల రవి,గాజు సాగర్,బొంది లక్ష్మణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే నెల ప్రభుత్వ సంచులలో రేషన్ బియ్యం పంపిణీ

**-తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**
**-సన్న బియ్యంతో పేదల కళ్ళలో ఆనందం**

**చురకలు విలేకరి, జగిత్యాల,ఆగస్టు 20 :** రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోంది.జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబందించిన మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేశారు.దీంతో ఆగస్టు వరకు రాష్ట్రంలో రేషన్ పంపిణీ ఆగిపోయింది.వచ్చె నెల సెప్టెంబర్ నుండి రేషన్ బియ్యం తిరిగి పంపిణీ చేయనున్నారు.ఈ క్రమంలో రేషన్ తీసుకునే వారికి ఉచితంగా రేషన్ సంచులను ప్రభుత్వమే ఇవ్వనుంది.ఈ సంచుల్లో సన్న బియ్యంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ముద్రించినట్టు తెలుస్తోంది .ఇప్పటికే ఈ బ్యాగులు రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్ డీలర్లకు అందించి నట్లు అధికారుల ద్వారా తెలిసింది. సెప్టెంబర్ నెల నుంచి రాష్ట్రంలోరేషన్ తీసుకునే వారికి సన్న బియ్యంతో పాటు ఈ ప్రత్యేకమైన సంచులను కార్డు దారులకు ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ




సంచులను బయట కొనాలంటే ?50 వరకుధర ఉంటుందని వ్యాపారులు చెబుతుండగా ప్రభుత్వం రాష్ట్రంలోని రేషన్ కార్డు హోల్డర్లందరికి ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ సంచులపై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫొటోలతో పాటుగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫొటో కూడా ఉండేలా ముద్రించారు.ఈ సంచి మీద ఇందిరమ్మ అభయ హస్తం పేరు తో ఆరు గ్యారంటీలకు సంబం ధించిన వివరాలను కూడా ముద్రించిన బ్యాగుల తోనే సెప్టెంబర్ నెల రేషన్ ఇవ్వను న్నారు.దీంతో రేషన్ కార్డు దారులకు ఇంటినుండి స్వంత బ్యాగులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందించే బ్యాగులతోనే బియ్యం తీసుకురావడం సులభతరం అవుతుందన్న అభిప్రాయాలు



వ్యక్తమవుతున్నాయి.

**ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం : చింతల నిర్మలా రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు**

ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలా రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందిస్తుందని చెప్పారు.అలాగే సెప్టెంబర్ నెల నుండి లబ్దిదారులు రేషన్ బియ్యం తీసుకు పోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బ్యాగులు అందిస్తుందని నిర్మలారెడ్డి చెబుతూ పేద ప్రజల సంక్షేమానికికృషి చేస్తుందన్నారు.

**సన్నబియ్యాన్ని సంబరంగా తింటున్నారు:**

**వేముల సుభాష్:బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు**

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యాన్ని అందరూ సంబరంగా తింటున్నారని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సు భాష్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కుమార్ లు నిత్యం అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని చెప్పారు.సన్న బియ్యంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, దాంతో పాటు సెప్టెంబర్ నుండి రేషన్ తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బ్యాగులు అందిస్తుందని, రేషన్ కార్డు దారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్

**-ఇబ్రహింపట్నం మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (20) :** గ్రామలలో విద్యుత్ వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లుల బకాయిల వసూళ్ల కోసం విద్యుత్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్ పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ అదికారి సుదర్శనం, మెట్ పల్లి డిఈ మధుసూదన్,మల్లాపూర్ ఎడిఈ



మనోహర్ అదేశాలమేరకు మండలం లోని గోదూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,యామాపూర్,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,బర్దిపూర్, ములరాంపూర్, ఎర్దండి, కోమటికొండాపూర్, వర్షకొండ, డబ్బ, ఎర్రాపూర్, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపూర్, కోజన్ కొత్తూర్ గ్రామాలలో విద్యుత్ వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లుల బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు గ్రామలలో ప్రత్యేక బృందాలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ విద్యుత్ మీటర్లు,బిల్లులను పరిశీలిస్తూ పాత బకాయిలు వసూలు చేస్తున్నట్లు,బకాయిల వసూళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ పై ఒత్తిడి పెంచుతున్నందున వినియోగదారులు సహకరించాల్సిందిగా ఎఇ కోరారు. విద్యుత్ బకాయిల వసూళ్ల బృందంలో జెఎఓ తిరుపతి రావు,సబ్ ఇంజనీర్ రాజేష్ నాయక్,సినియర్ అసిస్టెంట్ శంకర్, లైన్ ఇన్స్పెక్టర్ ఫ్రాంక్లిన్, కుక్కల గంగాధర్, లైన్‌మెన్ కోలిపాక రాజు,గట్ల శ్రీధర్, తంగళ్ళపెల్లి శ్యామ్, ఎఎల్ ఎం చింతకింది రవి,చంద్రశేఖర్,పిట్టల శ్రీధర్, తాత్కాలిక సిబ్బంది నునే శ్రీధర్, గాందరి శ్రీకాంత్, రాము,రాజు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి

**-ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (20) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం ఉపాధ్యా యులను కోరారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహమ్మద్ సలీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ పాఠశాలకు మీ మీద సమయంలో హాజరుకావాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిం చుటకు,మెనూ ప్రకారంగా మధ్యాహ్నం భోజనం అదేవిధంగా మరియు 10వ తరగతి విద్యార్థులు మండలంలో మంచి పేరు వచ్చే విధంగా విద్యనభ్యసించాలని విద్యర్థులను సుచించారు.ప్రభుత్వ పాఠశాలలోని లైట్లు ఫ్యాన్లు డోర్లు ఇతర సామాన్లు అన్నింటిని భద్రంగా ఉంచు కోవలన్నారు.మధ్యాహ్న భోజనం కొరకు పాఠశాల ఆవరణలో పెంచుతున్న కిచెన్ గార్డెన్ పరిశీలించారు, పలు రకాల కూరగాయల చెట్లు పెంచి విద్యార్థులకు తాజా కూరగాయలతో చేసిన వంటలు అందించాలన్నారు.పాఠశాల పరిసర



ప్రాంతంలో ఎక్కడ కూడా పిచ్చి మొక్కలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలని పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు కోదండపాణి,ఉపాధ్యాయులు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డా: కాయితి శంకర్‌కు సన్మానం

**సన్మానించిన విహెచ్‌పి జాతీయ కార్యదర్శి కేశవరాజు**



**చురకలు విలేకరి, జగిత్యాల,ఆగష్టు 20 :** జగిత్యాల జిల్లా సీనియర్ జర్నలిస్టు డా.కాయితి శంకర్ కు జర్నలిజం విభాగంలో పేద ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటు వివిధ కథనాలు రాసినందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డులను టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ ఈ నెల 17 న షోలాపూర్ లో యూనివర్సిటీ అధికారులు డాక్టర్ కాయితి శంకర్ కు ప్రధానం చేయగా బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక మాధవ నిలయంలో అఖిల భారత విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి ఆకారపు కేశవరావజు డా.కాయితి శంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిస్వార్థంగా పేద ప్రజలకు సేవ చేసినప్పుడే గుర్తింపు వస్తుందని ఈ అవార్డు రావడం చాలా గర్వకారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణచారి,బెజ్జంకిసుభాష్ విహెచ్ పి జిల్లాసహకార్యదర్శి, బొమ్మెర సత్యం సేవా భారతి జిల్లా ప్రముఖ్ ,జిల్లా సేవా సహ ప్రముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విప్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ నియోజికవర్గ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ను ఇబ్రహింపట్నం మండల నాయకులు ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ యూత్ కార్యదర్శి పుప్పాల నాగేష్ అధ్వర్యం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇబ్రహింపట్నం మండలం లో నిలిచిన యామాపూర్– ఇబ్రహింపట్నం, వేములకుర్తి– ఇబ్రహింపట్నం గ్రామల నుండి మండలకేంద్రనికి ఆగిపోయిన లింక్ రోడ్లు మర్మతులు జరిగేలా చుడాలని కోరారు.అనతరం విఫ్ ను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగోల్ల బాలు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అమ్ముల రాహుల్,దేశెట్టి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తిథి భోజన్ ద్వార ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని కోమటికొండాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు మధ్యాహ్నభోజనంలో పౌష్టికాహారం అందివ్వడం జరిగింది. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు జ్యోష్న తన జన్మదినం సందర్భంగా తిథి భోజన్ కార్యక్రమం లో భాగంగా 60 మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందివ్వడం పట్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి వారిని అభినందించారు.ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు వారి పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతర శుభ దినముల సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, శుచికరమైన భోజనం అందివ్వడం, మరియు సీజనల్ పండ్లు అందివ్వడం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, చిన్నయ్య, రత్నం,ప్రేమ్ కుమార్,సుధారాణి,రాణి, నర్మద, జ్యోష్నలు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఘనంగా టాటా ఏఐఏ సంకల్ప ర్యాలీ

**-100 మీటర్ల పొడువాటి జాతీయ జెండాతో ఘనంగా తిరంగా ర్యాలీ**
**-ప్రతి ఇంటా జాతీయ జెండా.. ప్రతి ఒక్కరికి జీవిత బీమా**
**-బ్రాంచ్ క్లస్టర్ హెడ్ ఎస్. రామకృష్ణారెడ్డి**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యం లో జీవిత బీమా ఏజెంట్లు, ఉద్యోగులు భారీగా సంకల్ప ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పొడువాటి జాతీయ జెండాను ప్రదర్శిస్తూ జగిత్యాల పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ క్లస్టర్ హెడ్ ఎస్.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జీవిత బీమా పై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. "దేశభక్తి ఉన్న ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఉండాలి.. కుటుంబాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరికీ జీవిత బీమా తప్పనిసరి"ఉండాలని ఉద్దేశంతోనే ర్యాలీ చేసినట్లు తెలిపారు. కుటుంబ పెద్దగా మనపై ఆధారపడిన మన కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలవడానికి ప్రతి ఒక్కరు జీవిత బీమా కలిగి ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండి జీవిత బీమా పాలసీలు తీసుకోవాలని తెలిపారు. టాటా ఏఐఏ జీవిత బీమాలో ప్రజల అవసరాలకు తగినట్లుగా అద్భుతమైన సరికొత్త పాలసీలు ఉన్నాయని ప్రజలు ఉపయోగించు కోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ర్యాలీలో 100 మీటర్ల జాతీయ పతాకాన్ని పట్టుకుని, సుమారు 200 మంది సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీ టాటా ఏఐఏ ఆఫీసు నుండి ప్రారంభమై టవర్ సర్కిల్, తహసీల్దార్ చౌరస్తా గుండా కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్,బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ మహేష్, లీడర్లు సృజన్, గూడెల్లి రాజు, రాగల రాజేందర్, బాపురెడ్డి, పవన్, అనిల్, రవికుమార్, లావణ్య, జయంతి, హరీష్, సాయికృష్ణ,అడ్వైజర్లు పాల్గొన్నారు.

# భూభారతి నివేదికను ఎప్పటికప్పుడు పరిశీలించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగస్టు (20) :** భూభారతి నివేదిక ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తహశీల్ కార్యలయం ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా భూ భారత్ కి సంబంధించిన రికార్డుల ను పరిశీలించి, త్వరగా పూర్తి చేయుటకు ఆదేశాలు జారీ చేశారు.అనతరం కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అనతం గోదూర్ గ్రామంలోని రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు తనిఖీ చేసి ఖరీఫ్ 2024 -25 బియ్యము త్వరగా మిల్లింగ్ చేసి అప్పగించేదుకు రెస్ మిల్లు యజమానికి ఆదేశాలు జారీ చేశారు.ఈకార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహశీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ లు ఉమపతి,శ్రీనివాస్, ఆర్ ఐ రమేష్, రేవంత్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్ గాంధీదే

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 20 :** ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి,నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28న ఆమోదం చేశారన్నారు.ఐటీ పితా మహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు,ఆధునిక భరతవనికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు.స్థానిక సంస్థ ల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే దుకు కృషితో పాటు చేశారని కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధు లు అందించేదుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, షాకీర్,బత్తిని భూమయ్య,వాసం దిలీప్,తలారి రాజేష్, కడకుంట్ల నరేష్,హరీష్ రావు,పొన్నం శ్రీకాంత్,రాకేష్ నాయక్,మసూద్, బొమ్మకంటి నవీన్,అశోక్,సాగర్, సంతోష్,రాజేష్,ఆకుల రాజేందర్,మండ రమేష్,రాజు రావు,కొత్తపల్లి గోపాల్,కోల రవి,సుదవేని మురళి,తాటిపాముల రవి, మీనుగు అంజయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, సంతోష్,బాపురావు రాజీవ్ రాజేష్, సాయి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పోర్ట్ ఫోలియో జడ్జిని కలిసిన ధర్మపురి న్యాయవాదులు

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 20 :** ధర్మపురిలో 2021 సంవత్సరంలో కోర్టు ఏర్పాటు కాగా ప్రస్తుతం ఉన్న తాత్కాలిక భవనాన్ని శాశ్వత భవనంగా కేటాయించాలని ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు సీనియర్ బార్ కౌన్సిల్ మెంబర్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో హైకోర్టులో బుధవారం పోర్టు ఫోలియో జడ్జి యారా రేణుక ను కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీ గూడ జితేందర్ రెడ్డి, సీనియర్ ఈసీ మెంబర్ రౌతు రాజేశ్, ఈసీ మెంబర్ కస్తూరి శరత్ కుమార్ లు పాల్గొన్నారు.



## రోడ్లపై చెత్త పారవేస్తే జరిమానా



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,ఆగస్ట్ 20 :** మెట్ పల్లి పురపాలక సంఘం కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో పట్టణంలోని రెస్టారెంట్ యజమాని రోడ్డుపై ఇష్టానుసారంగా చెత్త వేయడంతో జరిమానా విధించడం జరిగింది రోడ్లపైన వాహనాలు నిలపడం మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించని దుకాణదారులకు అరటిపండ్ల దుకాణదారులకు,మక్కెన్లు అమ్మేవారికి ఫుట్ పాత్లపై దుకాణాలు పెట్టి పట్టణానికి వచ్చి పోయే ప్రజలు ఇబ్బంది పడుతున్నందున మెట్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తో కలిసి అవగాహన కల్పించడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ షాప్ యజమానులు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త పారవేస్తే జరిమానా విధించబడునని తెలిపినారు రెస్టారెంట్ యజమాని ఈరోజు షాపు ముందర రోడ్డుపై చెత్త పోసినందున అతనికి 2000 జరిమానా విధించడం జరిగిందని తెలిపినారు ఫుట్ పాత్లను ఆక్రమించుకొని అరటి పండ్ల దుకాణదారులకు మక్కెన్లు అమ్మేవారు రోడ్లపై దుకాణాలు పెట్టి రాకపోకలకు ఇబ్బంది చేసినచో కఠిన చర్యలు తప్పవని తెలిపినారు కొన్ని షాపులు రోడ్లపై వచ్చినందున షాపులను వెనుకకు జరపడం జరిగిందని తెలిపినారు ఆటో యజమానులు ఆటో రోడ్లపై పెట్టకుండా వెనుకకు జరిపి పెట్టుకోవాలని అవగాహన చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల పోల్ సాఫ్టువేర్ పోలింగ్ స్టేషన్‌లవారిగా మ్యాపింగ్ చెయ్యాలి

**-జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి మధన్ మోహన్**



**చురకలు విలేకరి ఇబ్రహిం పట్నం అగష్టు (20) :** ఓటర్ల పోల్ సాఫ్టువేర్ పోలింగ్ స్టేషన్ లవారిగా మ్యాపింగ్ చెయ్యాలని జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి మధన్ మోహన్ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో జగిత్యాల పంచాయతీ అధికారి మధన్ మోహన్ పర్యటించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ, పిఆర్ ఎఇ,ఎపిఓ,ఎపిఏయంలతో సమావేశం నిర్వహించి పలు అంశాల పైన చర్చించారు.మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కి సంబంధించిన పంచాయతీ ల వారిగా ఓటర్లను టీ పోల్ సాఫ్టువేర్ లో జాగ్రత్తగా మ్యాపింగ్ చెయ్యాలని సాఫ్ట్ వేరును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ మహమ్మద్ సలిం,పిఆర్ ఎఇ అభినవ్,ఎపిఓ కోమురయ్య,మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్టియు మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 20 :** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్టియు టిఎస్ రాష్ట్ర సంఘం తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను పిఆర్టియు టిఎస్ వెల్గటూర్ మండల శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మండల విద్యాధికారి బి. ప్రభాకర్, వెల్గటూర్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్.నందయ్య లు ఆవిష్కరించారు. పి ఆర్ టి యు టి ఎస్ వెల్గటూర్ మండల శాఖ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ హైదరాబాదులో పిఆర్టియు టిఎస్ సంఘం తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింగం, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, జోగం శ్రీనివాస్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానేరు జలాలకు పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

**-కుడి కాలువకు నీటి విడుదల**
**-ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లో రెండు టీఎంసీల నీరు**
**-హాజరైన ఎస్పీ మహేష్ బి గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 20 :** గంభీరావుపేట మండలం లోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు.ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు.అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన నాయకుడు రాజీవ్‌గాంధీ

**-ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 20 :** దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని వక్తలు పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ లు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాల న్నారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుక రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,ఏఎంసి డైరెక్టర్లు సూడిది రాజేందర్,మెండే శ్రీనివాస్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ రవీందర్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి , గుర్రపు రాములు,బందారి బాల్రెడ్డి, బాపురెడ్డి,పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్,అనిల్ నాయక్, పొన్నాల మల్లారెడ్డి, షకీల్, సోషల్ మీడియా ప్రతినిధి భీపేట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 20 :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని చెప్పారు. ఇందుకోసం యువత, కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి దామోదర్ రావువేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, ,,సాయిరి మహేందర్, పన్నాల రాములు, బిరుదు కృష్ణ, అమిరిశెట్టి రాజలింగం, తిరుమల రావు, రఫీక్, ఫయాం, వేగోళం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 20 :**

వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ )అశ్విని తానాజీ వాకాడే కళాశాలను సందర్శించారు. కళాశాలకు 5 లక్షల, 30వేల రూపా యలు సివిల్ రిపేర్లు, ఎలక్ట్రిఫికేషన్ కొరకు మంజూరు. కాగా ఆ పనులపై ఇంజనీరింగ్ అధికారులకు ప్రిన్సిపాల్ కు సూచనలు చేశారు. సకాలంలో పనులు పూర్తయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అధ్యాపకులు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## డాక్టరేటు అందుకున్న కావటి సతీష్ యాదవ్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 20 :** మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు కావటి మల్లయ్య రాజమ్మ దంపతుల కుమారుడు కావటి సతీష్ ఉస్మానియా విశ్వ విద్యాలయం ఠాగూర్ ఆడిటోరియం హైదరాబాద్ లో మంగళ వారం జరిగిన 84 కాన్వి కేషన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉస్మానియ విశ్వవిద్యాలయ చాన్సిలర్ జిష్టు దేవ్ వర్మా, ఇస్రో చైర్మన్ డా.వి. నారాయనన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియ విశ్వవిద్యాలయ వి.సి ఆచార్య కుమార్, వివిధ విభాగాల డీన్ లు, ప్రొఫెసర్లు, విద్యారులు పాల్గొన్నారు. డాక్టరేట్ అందుకున్న సతీష్ యాదవ్ ను పలువురు అభినందించారు.

## అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 20 :** మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు అని యూత్ కాంగ్రెస్ కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు రాజు రెబల్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. నేడు తెలంగాణలో అభివృద్ధి ప్రదాత అంటే శ్రీధర్ బాబు మాత్రమే అని రాజు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఐటి కంపెనీలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఎంతో మేలు చేస్తున్నారని దీంతో నిరుద్యోగ సమస్య రూపుమాపడంలో శ్రీధర్ బాబు దిట్ట అని అన్నారు. విదేశాల నుండి ఐటీ కంపెనీల ఏర్పాటు కొరకు కోట్ల నిధులు తీసుకువచ్చి తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సర్కార్ అప్పులకు చేస్తే నేడు ప్రజా సర్కార్ ఆ అప్పులను పూడుస్తూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వారికి పేద ప్రజలకు అండగా ఉంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి పనులు మాత్రం ప్రతిపక్షాలకు కనిపించడం లేదని కళ్ళు లేని కబోధులని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

## విద్యార్థినిలకు బహుమతుల ప్రదానం



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 20 :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో జాతీయ గీతాన్ని ప్రదర్శించిన 8వ తరగతి విద్యార్థినులకు బుధవారం ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి చేతుల మీదిగా సత్కారం బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా 8వ తరగతి బాలికలు సాయి శరణ్య, దీక్షిత, సంతోషిని, సాత్వికలు ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో జనగణమన జాతీయ గీతాన్ని ప్రదర్శించారు. వారి వినూత్న ఆవిష్కరణ ఆ రోజు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ ప్రత్యేక ప్రదర్శనతో సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కూడా విద్య అందుబాటులో ఉండేలా సమగ్ర విద్యకు వీణవంక పాఠశాల ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐటీ రంగానికి పెద్దపీట వేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

**- కాంగ్రెస్ పార్టీ నేతలు కొయ్యడ శ్రీనివాస్, బొచ్చు చందర్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 20 :** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు.అనంతరం రాజీవ్ గాంధీ పేరు మీద చెట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుడు,దేశం కోసం పేద బడుగు బలహీన వర్గాల కోసం విషయంలో యువకుల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి రాజీవ్ గాంధీ ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవత్మకంగా మార్పులను తీసు కొచ్చారు.తన హయాంలో టెక్నాలజీకి పెద్దపీట వేశారు.టెలి కమ్యూనికేషన్స్ రక్షణ వాణిజ్య విమాన,సంస్కరణాల ప్రవేశపెట్టారు విద్యా అవకాశాలు సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ తీసుకొచ్చారు అదేవిధంగా భారత దేశ యువకులకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు వినియోగించుకోవాలని యువతీ యువకులకు ప్రోత్సాహాన్ని ఇచ్చి దేశ రాజకీయాలలో విద్యారంగంలో ఉద్యోగ రంగంలో వ్యాపార వాణిజ్య రంగాలలో యువకులు ముందుండాలని వారి ఆలోచన విధానంతో ఈరోజు దేశ ప్రజలందరూ సెల్ఫోన్ ల్యాప్టాప్ ఐటీ రంగాన్ని ఉపయోగించుకుంటున్నారంటే ఈరోజు యువత మొత్తం ఐటి రంగంలో ముందున్నారంటే అది రాజీవ్ గాంధీ యొక్క ఘనత అన్న విషయాన్ని కూడా మనం తెలుసుకోవాలి అదేవిధంగా దేశం కోసం తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రజలే నా ప్రాణం అంటూ ప్రజాసేవలో ముందుకు సాగి ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ ఈరోజు దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం మతాలతో కులాలతో రెచ్చగొడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు జీఎస్టీ భారంతో నానా ఇబ్బందుల గురిచేస్తుంది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, మెరుగు శ్రీశైలం గౌడ్, చందుపట్ల రాఘవరెడ్డి, సదానందం గౌడ్, మడికొండ శీను, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఒంటేరు శ్రవణ్ కుమార్, లక్కం వసంత, ఎండి కాయముదిన్, బుచ్చు భాస్కర్, దొమ్మాటి బాబురావు, చిలువేరు రాఘవ, మహేందర్, బుచ్చు జెమిని, ఒంటరి వరుణ్, వక్కేల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బ్రిడ్జి వద్ద సబ్ స్టేషన్‌ను తరలించాలి



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 20 :** భారీ వర్షాలు కురిస్తున్నప్పుడు డ్రైనేజీ నుండి నీరు వెళ్లకుండా సబ్ స్టేషన్ వద్ద నీరు నిలిచి ఇళ్లకు, బావిలోకి నీరు చేరడంతో గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిధిలోని వెల్గటూర్-రాజక్కపల్లి గ్రామాల మధ్య పెద్ద వాగు పై నూతనంగా బ్రిడ్జిలు నిర్మించినప్పటికి బ్రిడ్జిలకు ఇరువైపుల బీట్ రోడ్డు వేయకపోవడంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్డు మొత్తం గుంతల మయమై రోడ్డు పై నీరు నిలిచి వాహనదారులకు నరకప్రాయంగా మారిందని,రాజక్కపల్లి గ్రామం నుండి పెద్ద వాగు వరకు నిర్మించిన డ్రైనేజీ ధ్వంసంమై అట్టి డ్రైనేజీలో వర్షపు నీరునిలిచి ఇళ్లలోకి, బావిలోకి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, పెద్దవాగు బ్రిడ్జి సమీపంలోని సబ్ స్టేషన్ ముందర డ్రైనేజీ పూర్తిగా ధ్వంసమై నీరు నిలిచి ఇళ్లలోకి వస్తుందని ఈ విషయాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఇరిగేషన్ ఏఈ వెంకట్, ఆర్ అండ్ బి ఏ ఈ భరద్వాజ్ ల దృష్టి కి తీసుకువెళ్లగా బుధవారం పై అధికారులు గ్రామనికి వచ్చి సబ్ స్టేషన్ ముందు ధ్వంసమైన డ్రైనేజి ని జేసీబీతో క్లిన్ చేయించి వర్షపు నీరు ను తొలగించారు. ఇప్పటికైనా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు పెద్ద వాగు వద్ద ఉన్న సబ్ స్టేషన్ ను అక్కడ నుండి మెగా కంపెనీ ద్వారా తరలించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మహిళల భద్రత,రక్షణకు
# షీ టీమ్స్‌తో మరింత భరోసా



**చురకలు విలేకరి, ధర్మ పురి, ఆగస్టు 20 :** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు భరోసా టీం, షీ టీం, ఏహెచ్టియూ టీం మరియు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మపురి రెండవ ఎస్ఐ మిర్యాల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థినులు ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. మహిళలు, బాలికల రక్షణ కోసం షీ టీమ్, ఏహెచ్ టీ యూ, టీమ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాయని, షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు.అదేవిధంగా 8712670783 నంబర్ ద్వారా వాట్సాప్‌లో కూడా ఫిర్యాదులు అందజేయవచ్చని వివరించారు. విద్యార్థినులు సామాజిక మాధ్యమాల వినియోగంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫార్మ్‌లలో ఫోటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతను కాపాడుకోవాలని సూచించారు. మహిళలకు, పిల్లలకు నూతన చట్టాలు మరింత అండగా, రక్షణగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీమ్, భరోసా టీమ్, ఎహెచ్ టి యూ, టీమ్, పోలీస్ కళాబృంద సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 :** మహారాష్ట్రలో వరదల్లో గల్లంతై మృతి చెందిన మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్కు చెందిన ముగ్గురు మహిళలు ఇటీవలే మహారాష్ట్రలోని ఉద్దీర్కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వరదల్లో చిక్కుకొని గల్లంతై మృతి చెందగా వారి కుటుంబాలను బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డితో కలసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మట్లాడుతూ దైవక్షేత్ర దర్శనాలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని, ఈ ప్రమాద విషయాన్ని సీఎంరేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గల్లంతైన ముగ్గురు మహిళల్లో ఇద్దరు మహిళల మృతదేహాలు లభ్యం కాగా, మరో మహిళ మృతదేహం కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసేలా చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా రవి, తిరుపతి, సిరాజ్, నాగేంద్రతదితరులు పాల్గొన్నారు.



# డీలర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట,ఆగస్టు 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రేషన్ డీలర్ల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మండల శాఖ కమిటీ వివరాలను సంఘం సభ్యులు వెల్లడించారు. అధ్యక్షుడిగా అందే చందయ్య ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ బాబా, ప్రధాన కార్యదర్శిగా ముక్క శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చల్ల మధుసూదన్ రెడ్డి జాయింట్ సెక్రెటరీగా బత్తుల లక్ష్మి , కోశాధికారిగా జవాజి రాజు, ముఖ్య సలహాదారులుగా తాటిపల్లి శ్రీనివాస్ ,కెమ్మసారం దుర్గయ్య, క్యారం రేణుక, మూడవత్ రాజేశ్వరిని ఎన్నుకున్నారు.

# సంస్కరణల సృష్టికర్త రాజీవ్ గాంధీ

**-టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 20 :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సంస్కరణల సృష్టికర్త అని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణం జువ్వాడి భవన్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈ దేశానికి స్వర్గీయ రాజీవ్ గాంధీ తీసుకవచ్చిన టెలికమ్యూనికేషన్స్, ఐటి రంగం, అలీన విధానం, 18 ఏళ్లకే ఓటు హక్కు, గ్రామాలకు టెలిఫోన్ విస్తరణ, ఎడ్యుకేషన్ పాలసీ, పొరుగు దేశాల పట్ల మైత్రి ఇలా చెప్పుకుంటు పోతే దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చిన ధీరుడు మాజీ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, పట్టణ కార్యదర్శి మేకల నరసయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సదుల వెంకటస్వామి, ఎడ్ల రమేష్, ముక్కెర లింబాద్రి, ముల్క ప్రసాద్, డాక్టర్ రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 20 :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంలో వెల్గటూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్గటూర్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి.మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్.. వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి.మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి,గంద్ర శ్రీకాంత్ రావు, బందెల ఉదయ్ గౌడ్ ,మెరుగు నరేష్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు జూపాక ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్, ఆలయ కమిటీ డైరెక్టర్ గుమ్ముల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమిశెట్టి రమేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, గాజుల విజయ్ గౌడ్,మేకల సంతోష్,కుశ లక్ష్మణ్,వడ్కాపురం రవి,హరీష్, పోచయ్య,నందయ్య,లక్ష్మణ్,అజయ్,ప్రభాకర్,కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సున్ని మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**-చివరిరోజు ప్రధాన ర్యాలీలో బ్యాండ్ మేళా, డిజే సౌండ్ సిస్టం స్పీకర్లు, బైక్ ర్యాలీలు నిషేధించాం**
**-సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి స్పష్టం**

**కరీంనగర్, ఆగస్టు 20 :** ఈద్ మీలాదున్నబి మహనీయ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో 12 రోజుల ఆధ్యాత్మిక సదస్సులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక పోస్టర్ ను (గోడ పత్రిక) బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలాన అబ్దుల్ ఖయ్యూమ్ జియాయి



మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా ఘనమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఆగస్టు 24నుంచి సెప్టెంబర్ 04వరకు 12రోజులపాటు ఆధ్యాత్మిక సదస్సులు (జల్సా) ఉంటాయని తెలిపారు. ఈనెల 24న మహ్ఫిలే దరూద్ షరీఫ్ జామా మస్జిద్, , 25న మహిఫిలే దరూద్ షరీఫ్ కరీముల్లా షా దర్గాహ్, 26న మస్జీద్ నబీ డాక్టర్ స్ట్రీట్ లో జల్సా, 27న దారుస్సలాం ఎంఐఎం కార్యాలయంలో దరూద్ షరీఫ్ మహిఫీల్, 28న సాలార్ చౌక్ జల్సా, 29న మస్జిద్ ఫజ్లే హఖ్ దరూద్ షరీఫ్ మహిఫిల్, 30న మస్జిద్ బిలాల్ వద్ద జల్సా, 31న ఐబీఏ గార్డెన్ జల్సా, సెప్టెంబర్ 01న మహబూబియా మస్జిద్ హుస్సేనీపురాలో జల్సా, 02న ఆజం గెస్ట్ హౌజ్ ఖాన్ పురలో మహిళల ఆధ్యాత్మిక సదస్సు ఉదయం 11నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, 03న ఆమేర్ నగర్ మధు గార్డెన్లో జల్సా, 04న రాజీవ్ చౌక్ మస్జిద్ అస్లామి ఎదుట చివరి జల్సా ఈఆధ్యాత్మిక సదస్సులు నిర్వహించబడుతాయని చెప్పారు. అన్ని ఆధ్యాత్మిక సదస్సులు దరుద్ షరీఫ్, జల్సాలు ఇషా నమాజ్ తర్వాతనే ఉంటాయన్నారు. . చివరి రోజు మహమ్మద్ ప్రవక్త జన్మదినం రోజున మిలాదున్నబి సందర్భంగా నగరంలోని జామ మస్జిద్ ప్రాంగణం నుండి ర్యాలీగా బయలుదేరి వివిధ చౌరస్తాల మీదుగా టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్ మీదుగా సయ్యద్ కరీముల్లాషా దర్గాహ్ వద్ద ముగుస్తుంద న్నారు. సున్ని మర్కజి మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగే ర్యాలీలో ఎలాంటి డీజే సౌండ్ సిస్టం స్పీకర్ బాక్స్ లు ఉండవని బ్యాండ్ మేళా సైతం ఉండదని బైక్ ర్యాలీలు పూర్తిస్థాయిలో తమంతట తామే స్వీయ నిషేధం పాటిస్తున్నామని స్పష్టం చేశారు. నగరంలో నిర్వహించే బైక్ ర్యాలీకి సున్నీ మర్కజి మీలాద్ కమిటీకి ఎలాంటి సంబంధం ఉండబోదని చెప్పారు. 12 రోజుల పాటు నగరంలో జరిగే ఈకార్యక్రమాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సున్నీ ఇస్లామీయ ధార్మిక పండితులు వస్తున్నట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక సదస్సులను..చివరి రోజు ర్యాలీని నగర ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. మౌలానా ఖయ్యూమ్ జియాయి, అబ్దుల్ కరీం జాహిద్, సయ్యద్ షా యుసుఫోద్దీన్ ఖాద్రి రియాజ్, సలావుద్దీన్ ఖాద్రి, సయ్యద్ అబ్బాస్ హుస్సేన్, యూసుఫ్ బేగ్, ఆయుబ్ ఖాన్, హాబీబుద్దిన్ ఖాద్రి, ఖాజా ఖురేషి, సయ్యద్ బిలాలొద్దిన్ ఖాద్రి, సయ్యద్ యూసుఫ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**

**చురకలు విలేఖరి,నిజామాబాద్, ఆగస్టు, 20 :** ఈరోజు నిజామాబాద్ పట్టణంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణములో నిజామాబాద్ బోధన్ కామారెడ్డి సంగారెడ్డి మెదక్ సిద్దిపేట్ ప్రాంతాలకు చెందిన వాణిజ్య పనుల శాఖ ఉద్యోగులతో సమావేశం జరిగిన సమావేశానికి సభాధ్యక్షులుగా నాగరాజ్ వహించగా ముఖ్య అతిథులు గా తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు కరీంనగర్ ఉమ్మడి జిల్లాల టిసిటిఎన్జీవోస్ సంఘం జిల్లా అధ్యక్షులు జి బిక్షపతి టీ సిటీ ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ కుదురత అలీ నిజామాబాద్ మాజీ టిసిటిఎన్జీవోస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన నిజామాబాద్ డివిజన్ వాణిజ్య పనుల శాఖ ఉద్యోగుల సమావేశంలో తెలంగాణ టిసిటిఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్య



ల పరిష్కారం కొరకు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఎన్నో సమస్యలను ప్రభుత్వం దృష్టికి మరియు వాణిజ్య పనుల శాఖ రాష్ట్ర కమిషనర్ కే హరిత దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేస్తుందని అందుకే ఈ సంఘంలో చేరండి సంఘానికి బలోపేతం చేయండి అని వాణిజ్యబనుల ఉద్యోగులకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిలుపుచారు అందుకే మేమందరం టిసి టిఎన్జీవోస్ సంఘంలో చేరుతాం అని చెప్పి అందరూ టి సి టి ఎన్జీవోస్ సంఘానికి సంబంధించిన సభ్యత తీసుకొని వారందరూ మాకు ఒకటి వెంటనే నిజామాబాద్ డివిజన్ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అర్హత కమిటీ వెంటనే వేయాలి అని వారందరూ చెప్పటముతో అక్కడనే తాత్కాలికముగా నూతన కార్యవర్గానికి అందరి అభిప్రాయాల ప్రకారం సంఘ నాయకులను ఎన్నుకోవడం జరిగింది నిజామాబాద్ తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా వై గంగాధర్ అసోసియేట్ అధ్యక్షులు కే గిరిధర్ ఉపాధ్యక్షులు సి రాజేష్ లావణ్య రేణుక జనరల్ సెక్రెటరీ అలీ షరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగన్నాథ్ జాయింట్ సెక్రెటరీఫ్ నవీన్ రాజ్ బలరాం సతీష్ కోశాధికారి ఎం రాజేశ్వరరావు లేడీస్ రిప్రెజెంట్ యు స్వర్ణలత యు శరణ్య సర్వణ్యాత్ పబ్లిక్ సిటీ సెక్రెటరీ పోశత్య కార్యవర్గ సభ్యులు పి సతీష్ రెడ్డి వివేక్ సాజిద హరిక ప్రవీణ్ తదితరులు నూతన కార్యవర్గాని కి ఎన్నికైనారు అని మహమ్మద్ ముజా హిద్ హుస్సేన్ తెలియజేశారు. మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ నిజామాబాద్ డివిజన్ నూతనముగా ఎన్నికైన ఉద్యోగ సంఘం నాయకులు నిజామాబాద్ డివిజన్లో ఉన్న సిటిఓ కార్యాలయంలో మరియు జాయింట్ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి సంఘ నాయకులు కృషి చేయాలి ఉద్యోగుల ఏదైనా సమస్యలు ఉన్నాచో ఆ సమస్యలను నిజామాబాద్ డివిజన్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ వేణుగోపాల రావు గారి దృష్టికి తీసుకొని వెళ్లి సమ స్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని ఉద్యోగులను విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ సందర్భంగా నిజామాబాద్ డివిజన్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిష నర్ వేణుగోపాలరావు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భముగా వేణుగోపాల రావు తెలంగాణ స్టేట్ టి సి టి ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు జి బిక్షపతి లక్ష్మీనారాయణ గంగాధర్ అలీ షరీఫ్ మహమ్మద్ కుదరత అలీ అందరూ కలిసి వేణుగోపాలరావు స్వీట్ తినిపించి శాలువాతో పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు నూతనపుగా ఎన్నికైన నిజామాబాద్ డివిజన్ టిసిటిఎన్జీవోస్ సంఘం అధ్యక్ష కార్యవర్గానికి కూడా పరిచయం చేసి గారి చేతుల మీదగా అధ్యక్షులకు కార్యదర్శిలకు సన్మానం చేయించడం జరిగింది.

# పెద్దమ్మ సమీపంలో రోడ్డు ప్రమాదం...వ్యక్తి దుర్మరణం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 20 :** గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై కారు స్కూటీ ఢీకొన్న సంఘటనలో పల్వంచ కు చెందిన కడమంచి వెంకటి అనే వ్యక్తి దుర్మరణం చెందాడు.



ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటకు చెందిన వ్యక్తి కామారెడ్డి ప్రాంతం నుండి కారులో వస్తుండగా సిరిసిల్ల ప్రాంతం నుండి కామారెడ్డి వైపు వెళు తున్న వెంకటిస్కూటీ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ వెంకటి దుర్మరణం చెందగా స్కూటీ కారు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంపై గంభీరావు పేట ఎస్ ఐ రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి దేవాలయ 63వ వార్షికోత్సవం

**-అమ్మవారికి 108 మంది దంపతులచే అష్టోత్తర శత (108) కళశాభిషేకం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 :** జిల్లా కేంద్రాల్లోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి 63వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక పూజలను నిర్వహించి. అమ్మవారికి పంచామృతములతో అభిషేకాలు నిర్వహించి, పవిత్ర ప్రయాగ్ రాజ్ కుంభమేళ మరియు గోదావరి జలములతో 108 దంపతులచే అష్టోత్తర శత (108) కళశాభిషేకం నిర్వహించబడును. ఈ పూజాక్రతులను బ్రహ్మశ్రీ తిగుళ్ళ విషుశర్మ, ఆలయ అర్చకులు నిర్వహించారు. మొదటిరోజు కావడంతో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు.విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, గాజోజి రాజగోపాల్ చారి , రాఘవ చారి, జనగామ గంగాధర్, అయిలా చంద్ర ప్రకాశ్, మునిధర్ ,వడ్లురి హరికృష్ణ, సత్యజిత్ , ప్రవీణ్, ఆలయ పూజారి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# దంపతుల అదృశ్యం



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన బోడ రవి, బోడ ప్రమీల అనే దంపతులు అదృశ్యమైనట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16న బోడ రవి ప్రమీల దంపతులు ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి కుమార్తె అంబటి మీనాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

# నానో ఎరువులపై అవగాహన సదస్సు




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఆగస్టు 20 :** నూతన వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ, రైతులకు పెట్టుబడి ఖర్చుల తగ్గింపు లక్ష్యంగా వ్యవసాయ శాఖ – ఇఫ్కో సంయుక్తంగా నానో ఎరువులపై ఇన్ ఫుట్ డీలర్లకు, రైతులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి సునీత మాట్లాడుతూ.. సాంప్రదాయ యూరియా, డీఏపీల వాడకం తో నేల, నీరు కలుషితం అవుతాయని, పెట్టుబడి ఖర్చులు పెరుగుతాయని అన్నారు. నానో యూరియా, నానో డీఏపీ వంటి ద్రవ రూప ఎరువులు వాడటం ద్వారా తక్కువ పరిమాణంలోనే అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. నానో ఎరువుల వినియోగ సామర్థ్యం 80% వరకు ఉంటుందని, వీటిని పంటకాలంలో ఒకసారి పిచికారీ చేసుకుంటే సరిపోతుందని రైతులకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులకు నానో ఎరువులపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ఇఫ్కో కంపెనీ జిల్లా మేనేజర్ బాలాజీ మాట్లాడుతూ.. నానో ఎరువుల వల్ల పంట దిగుబడి పెంపు, భూసారం మెరుగుదల,రైతులకు వ్యయభారం తగ్గుతుందన్నారు.నానో యూరియా కొనుగోలు చేసిన రైతుకు ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయఅధికారులు సూర్యనారాయణ,గణేష్, వైదేహి,భూమి రెడ్డి,ఖాదర్ హుస్సేన్, ఏ ఈ ఓ నిఖిల్, ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

# "స్థానికం" సమీపిస్తున్న వేళ... బిఆర్ఎస్‌లో చేరికలు..

**-గులాబీ తీర్థం పుచ్చుకున్న బిజెపి నేతలు**
**-బిఆర్ఎస్‌లో చేరిన సింగిల్ విండో ఛైర్మన్, ఉప సర్పంచ్**
**-గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఆగస్టు 20 :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఇన్నాళ్లు సన్నిహితంగా పనిచేసిన నేతలు బుధవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో గులాబీ తీర్థం పుచ్చుకోవడం స్థానిక రాజకీయాల్లో సంచలనం రేపింది.హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగిల్ విండో) అధ్యక్షుడు ఆలుమల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, విశ్రాంత ప్రభుత్వ అధికారి కట్కూరి మల్లారెడ్డి, రాజపల్లి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కట్కూరి కోమల్ రెడ్డి,ఆలుమల్ల రాజిరెడ్డి తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు. దీంతో నియోజకవర్గంలో బి జె పి కి గట్టి దెబ్బ తగిలినట్లయింది. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే కౌశిక్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు విలేకరులతో మాట్లాడుతూ.. హుజురాబాద్ అభివృద్ధి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమని తాము బలంగా విశ్వసిస్తున్నామని, ప్రజల కోసం అయన పనిచేస్తున్న తీరు తమకు నమ్మకం కలిగించిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్‌లో అన్ని స్థానాలు గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు.

**ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుంది - ఎమ్మెల్యే కౌశిక్**

హుజురాబాద్ ప్రజల కోసం తాను చేస్తున్న నిరంతర పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బిజెపి నాయకులు బి ఆర్ ఎస్ లో చేరిన సందర్భంగా అయన మాట్లాడుతూ.. వచ్చేది మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని, అందరు కేసీఆర్ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో, ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. పార్టీ లో చేరిన నాయకులకు అయన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు. పార్టీ కార్యకర్తలతో పాటు.. కొత్తగా పార్టీలో చేరిన వారిని తాను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని అయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, సీనియర్ నేత పోరెడ్డి శంతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కబడ్డి ఛాంపియన్స్ ట్రోఫీకి.. భూపతిరాజ్

**-భూపతిరాజ్‌కు అభినందనల వెల్లువ**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఆగస్టు 20 :**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీకి హుజురాబాద్ కబడ్డీ క్రీడాకారులు తూర్పాటి భూపతిరాజ్ ఎంపికయ్యారు. ఛాంపియన్స్ ట్రోఫీలోని "భద్రాద్రి బ్రేవ్స్" జట్టుకు భూపతి రాజ్ ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి హెచ్ సంపత్ రావు, కరీంనగర్ జిల్లా సెక్రెటరీ బుర్ర మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ సునీల్ రెడ్డి బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా భూపతి రాజ్ ను హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, గంద్ర సమ్మిరెడ్డి, రవీందర్, దామోదర్, నీరటి రమేష్, సీనియర్ క్రీడాకారులు కేక్కర్ల సారయ్య, మహేష్,, సతీష్ వర్మ, బాలకృష్ణ తదితరులు అభినందించారు. నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేయుటకు హుజురాబాద్ కబడ్డీ సీనియర్ క్రీడాకారులు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.

**35 వ ర్యాంకు సాధించిన చింతల దివ్యాంజలి**

హుజురాబాద్ కు చెందిన కబడ్డీ క్రీడాకారుడు చింతల సతీష్ వర్మ కుమార్తె దివ్యాంజలి హకింపేట్ లో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో 35వ ర్యాంక్ సాధించినట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి హెచ్ సంపత్ రావు,తెలిపారు. దివ్యాంజలిని ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# బోధన ఉపకరణాలతో ఆసక్తికర అభ్యసనానికి పునాది

**-జిల్లా విద్యాధికారి. కె, రాము**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 20 :** విద్యార్థులు ఆసక్తిగా విద్య అభ్యాసం చేయడానికి తరగతి గదిలో బోధన ఉపకారణాలు ఎంతగానో దోహదప డుతాయని జగిత్యాల జిల్లా విద్యాధి కారి,కె రాముపేర్కొన్నారు. బుధవారం వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలోజరిగిన మండల స్థాయిబోధన అభ్యసనసామాగ్రి ప్రదర్శనమేళాలో ఆయనపాల్గొని వెల్గటూర్,చెగ్యాం కాంప్లెక్స్ పరిధి ప్రాథమిక, ప్రాథమి కోన్నతపాఠశాలల్లో విద్యబోదించే ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాల ప్రదర్శనను పరిశీలించారు.ఆంగ్లం,తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం పాఠ్యాం శాల బోధనకు సంబంధించి ఉపాధ్యా యులు తయారుచేసిన బోధన ఉప కరణాలను జిల్లా విద్యాధికారిపరిశీ లించడంతో పాటువాటివినియోగాన్ని ఆయా ఉపాధ్యాయులతో ప్రదర్శన ద్వారా తెలుసుకున్నారు.సృజనాత్మకతతో విభిన్నఆలోచనతో తయారు చేసిన ఈ ఉపకరణాలను ఆచరణా త్మకంగా ఉన్నవాటిని మిగతా పాఠశాలలు వినియోగించుకొని అవగాహన పెంపొందించుకోవాలనిసూచించారు. ప్రదర్శనలోని ఉపకరణాలనుతరగతి గదిలో ప్రయోగించి విద్యార్థుల అభ్య సన సామర్థ్యాలను మెరుగుపరిచే విదంగాకృషిచేయాలని,దీనితో తొలి మెట్టుకార్యక్రమాన్నివిజయవంతంచేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని జిల్లా విద్యాధికారి సూచించారు.మండల స్థాయిలో ప్రదర్శించిన అత్యుత్తమమైన 10 బోధన ఉపకరణాలను జిల్లాలో జరిగే మేళాకు ఎంపిక చేశారు.ఈ టి ఎల్ ఎం అంబేద్కర్ నగర్, వెల్గటూర్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఈ బోధన ఉకరణాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. సబ్జెక్టులలో తమ సందేహాలను వీటితో నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా సమ న్వయకర్త కొక్కుల రాజేష్,మండల విద్యాధికారి బోనగిరిప్రభాకర్,కాంప్లెక్స్ ఎచ్ఎం, చిప్పనందయ్య,రిసోర్స్ పర్సన్స్ సంపత్, మహేష్,సాగర్,రమాదేవి, సత్తయ్య, శ్రీనివాస్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వైద్యవెంకటేష్, బి రజిని,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కవ్వంపల్లి ఇంట విషాదం



**-అనారోగ్య సమస్యలతో రెండో అన్న రాజేశం మృతి**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 20 :** మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇంట విషాదం చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజాము 2.30 గంటల ప్రాంతంలో రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం (67)తుది శ్వాస వదిలారు.రాజేశం గత నెల రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లో అధునాతన వైద్య చికిత్స అందినప్పటికీ పరిస్థితి విషమించిపోవడంతో రాజేశంను హైదరాబాద్ ఆసుపత్రి నుంచి కరీంనగర్‌లోని ఇంటికి తరలించారు. ఇంటికి చేరిన కొద్దిసేపటికే ఆయన తుది శ్వాస విడిచారు. రాజేశం కు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. మృతి విషయం తెలియగానే జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు అధికారులు రాజేశం స్వగృహానికి తరలివచ్చి ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు రాజేశం కుటుంబ సభ్యులను,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఓదారుస్తూ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.కరీంనగర్ లోని వాల్మీకి నగర్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర అంగడి బజార్, గాంధీ రోడ్ మీదుగా కిసాన్ నగర్ లోని శ్మశాన వాటికకు చేరింది.అంతకు ముందు కిసాన్ నగర్ లోని చర్చ్ లో రాజేశం పార్థివ దేహానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం కిసాన్ చేశారు. అనంతరం కిసాన్‌నగర్‌లో గల గ్రేవ్ యార్డ్ లో క్రైస్తవ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు.ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్డీవో మహేశ్వర్, సివిల్, ట్రాఫిక్ ఏ సీపీలతోపాటు పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, నగర మండల పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, బండారి రమేష్, అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, పార్టీ నాయకులు తుమ్మెనపల్లి శ్రీనివాసరావు, గంకెడి లక్ష్మారెడ్డి,బుదారపు శ్రీనివాస్, బి.రాఘవరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, అలవాల కోటి, మాతంగి అనిల్, కొమ్మెర దేవేందర్ రెడ్డి, మడుపు శ్యామ్, ప్రేమ్ కుమార్, కొంద్ర సురేష్, కనకం అశోక్,తాళ్లపల్లి నరేష్‌గౌడ్, బక్కారెడ్డి, గొల్లెన కొమురయ్య, తీగల పుష్పలత, బందెల మహేందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బండారు తిరుపతి పాల్గొన్నారు.

## కోటిలింగాల వద్ద గోదావరి ఉధృతి పరిశీలన



**చురకలు విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 20 :** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి వరద ఉధృతి ని మండల అధికారుల తోపాటు, ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం పరిశీలించారు.గోదావరి ఉధృతి పెరగడంతో గోదావరి స్నానాల కు వెళ్లే భక్తులు లోతట్టు ప్రాంతా నికి వెళ్లకుండా నిర్ణీతప్రదేశంలో నే స్నానాలు ఆచరించాలని, స్నానఘట్టాల వద్ద ఇలాంటి అవ్వాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్టమైన భద్రతఏర్పాట్లు చేశారు.గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో వెల్గటూర్ మండల రెవెన్యూ అధికారి రాంపల్లి శేఖర్,ఎంపిడిఓ కృపాకర్, స్థానిక ఎస్సై ఉమా సాగర్. వెల్లటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి. ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ . వెల్లటూరు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గొల్ల తిరుపతి,ఈఓ కాంత రెడ్డి వెల్లటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఎంపిటిసి రంగు తిరుపతి. గంద్ర శ్రీకాంత్ రావు . బందెల ఉదయ్ గౌడ్. మెరుగు నరేష్ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. ఆలయ కమిటీ డైరెక్టర్లు. పాల్గొన్నారు.